ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు ప్రారంభమయ్యాయి | 1

నారద వర్తమాన సమాచారం

జూన్ :23

రాజధాని పనులు ప్రారంభం.. మహిళా రైతుల పాదయాత్ర

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు ప్రారంభమయ్యాయి. దాంతో మహిళా రైతులు పాదయాత్ర చేపట్టారు. తుళ్లూరు శిబిరం నుంచి విజయవాడ కనకదుర్గ ఆలయం వరకు మహిళా రైతులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా మహిళా రైతులు మాట్లాడుతూ.. ఐదేళ్లుగా అనేక బాధలు పడ్డామని, గతంలో పాదయాత్ర అంటే చాలు పోలీసులు అడ్డుకునే వారి గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి ఊపిరి పీల్చుకుందన్నారు.